విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.
98498 39560



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight


# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక








సంపుటి : 5 సంచిక : 135 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: శుక్రవారం 15-5-2026 పేజీలు : 8 E-mail:vajrabharathi@gmail.com


## సతీశన్ ఆచరణాత్మక రాజకీయవేత్త



- సీఎల్పీ నాయకుడిగా ఎంపిక
- అధిష్టానం నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తిలో రమేశ్ చెన్నితాల!
- ఐయూఎంఎల్ ఒత్తిడితోనే సతీశన్ ఎంపిక
- క్షేత్రస్థాయిలో అండగా నిలిచిన నేతలు, కార్యకర్తలు
- 18న సీఎంగా ప్రమాణ స్వీకారం

2లో



## ఉత్తర్ ప్రదేశ్‌లో తుఫాను బీభత్సం..

- ఒక్క రోజే 100 మంది మృతి..
- హోరు గాలులు, వర్షంతో అల్లాడిన యూపీ..
- థండర్‌స్క్వాల్ ఎఫెక్ట్ కారణమని చెబుతున్న నిపుణులు..

2లో

ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు, తుఫాన్ అతలాకుతలం చేసింది. బుధవారం రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ వర్ష బీభత్సానికి రాష్ట్రంలో 100 మంది మరణించారు. ఒక్క ప్రయాగ్‌రాజ్‌లోనే 21 మంది మృతి చెందారు.

## ఫార్ములా ఈ-కార్ రేసు...
## కేటీఆర్‌కు నోటీసులు

- కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు
- జూలై 31న విచారణకు హాజరు కావాలని ఆదేశం
- ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ1గా కేటీఆర్

2లో



# పన్ను ఎగవేతలకు ఏఐ అస్త్రం..

- ఆదాయ వృద్ధికి సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం
- పన్ను ఎగవేతలను అరికట్టేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగం
- 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల ఆదాయం లక్ష్యం
- ఖనిజాలకు విలువ జోడించి ఆదాయం పెంచుకోవాలని సూచన
- పన్ను చెల్లింపుదారులను వేధించకుండా టెక్నాలజీతో వసూళ్లు చేయాలని ఆదేశం
- ఎర్రచందనం ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించేలా ప్రణాళిక

2లో



పన్ను ఎగవేతలను అరికట్టి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న లీకేజీలను సమూలంగా మూసివేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ఒక ఆయుధంగా వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, రవాణా వంటి కీలక శాఖల్లో ఏఐ ఆధారిత టూల్స్ వాడటం ద్వారా పన్ను ఎగవేతలను గుర్తించి, నిబంధనల ఉల్లంఘనలను నివారించాలని స్పష్టం చేశారు. ఏఐ ఆధారిత జీఎస్టీ రిటర్న్ స్క్రూటినీ వంటి విధానాలతో పారదర్శకత పెంచాలని, అయితే పన్ను చెల్లింపుదారులను ఎలాంటి వేధింపులకు గురిచేయకుండా టెక్నాలజీ సాయంతో వసూళ్లు జరపాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

- మిగతా 2వ పేజీలో



## తైవాన్ కోసం యుద్ధానికైనా సిద్ధమే!

- అమెరికా సరిగ్గా వ్యవహరించకపోతే ఘర్షణ తప్పదు
- డొనాల్డ్ ట్రంప్‌కు తేల్చిచెప్పిన చైనా అధినేత జిన్‌పింగ్
- బీజింగ్‌లో సమావేశమైన ఇరువురు నేతలు
- ఇరాన్ యుద్ధం, ఇంధన భద్రత, వాణిజ్యంపై విస్తృత చర్చలు
- సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయం
- ఇరాన్ అణ్వాయుధాలు సొంతం చేసుకోవడానికి వీల్లేదని స్పష్టీకరణ
- వైట్‌హౌస్‌ను సందర్శించాలని జిన్‌పింగ్ దంపతులకు ట్రంప్ ఆహ్వానం

## స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు

విస్తృతస్థాయిలో పార్టీ నేతల సమీక్షలు

నేడు సాధకులతో పవన్ కళ్యాణ్ భేటీ



2లో

## నీట్-యూజీ2026 రద్దు...
# మోడీ సర్కార్ ఫెయిల్

**యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిన మోదీ సర్కారు**



- పేపర్ లీకైతే సంబంధిత మంత్రిపై చర్యలు తీసుకోరా?
- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,మే14: నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన

- మిగతా 2వ పేజీలో



## మరోసారి లాయర్‌గా మమత

- టీఎంసీ కార్యకర్తలు, మైనారిటీలపై దాడులు జరిగాయి
- ఎన్నికల అనంతర హింసపై కలకత్తా హైకోర్టులో వాదనలు
- శాంతిభద్రతలను కాపాడాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశం

2లో



## ఒకే ఒక్క ఫొటోతో రూమర్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన కొడాలి నాని

- తాడేపల్లిలో వైఎస్ జగన్‌తో భేటీ అయిన కొడాలి నాని
- పార్టీ మారతారన్న ప్రచారానికి ఫొటోతో సమాధానం
- ఇటీవల బీజేపీ ఎమ్మెల్యేతో ఆలయాల సందర్శనతో పెరిగిన ఊహాగానాలు
- పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై చర్చించినట్లు వెల్లడి

# పన్ను ఎగవేతలకు ఏఐ అస్త్రం..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,27,506 కోట్ల భారీ ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. గడిచిన 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,10,643 కోట్లుగా నమోదైందని, ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 6 శాతం అధికమని అధికారులు సీఎంకు వివరించారు. ఈ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. పొరుగు రాష్ట్రాల ఆదాయ పద్ధతులను విశ్లేషించి, మన రాష్ట్రంలోనూ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఖనిజాలకు విలువ జోడింపు (వాల్యూ అడిషన్) చేయడం ద్వారా గనుల శాఖ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనాన్ని అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించేలా చూడాలని, దాని నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా రాష్ట్రానికి భారీ ఆదాయం సమకూరుతుందని చెప్పారు. అలాగే, రేర్ ఎర్త్ మినరల్స్ ద్వారా కూడా గనుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పెట్టుబడులకు అనుగుణంగా ఆదాయం పెరగాలి**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున వస్తున్న పెట్టుబడులకు అనుగుణంగా పన్నుల రూపంలో ఆదాయం కూడా పెరగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడులు వాస్తవరూపం దాల్చుతున్న కొద్దీ జీవీఏ, ఆదాయాలు పెరగాలన్నారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని గ్రోత్ రేట్ లక్ష్యాలను నిర్దేశించుకుంటే, రాష్ట్రవ్యాప్త లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలో లావాదేవీలు పెరుగుతున్నాయని, 22ఏ వంటి భూ వివాదాలు పరిష్కారమైతే ఆదాయం మరింత పెరుగుతుందని అంచనా వేశారు. వాహనాల రిజిస్ట్రేషన్లను 24 గంటల్లో పూర్తి చేయాలని, ఈవీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని రవాణా శాఖకు సూచించారు. పురపాలక, పంచాయతీరాజ్ శాఖల్లో పన్నుల వసూళ్లను క్రమబద్ధీకరించాలని, జీఐఎస్, డ్రోన్ సర్వేల ద్వారా అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు కీలక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఫార్ములా ఈ-కార్ రేసు... కేటీఆర్‌కు నోటీసులు

సిటీ కోర్టులు, (హైదరాబాద్): ఫార్ములాఈ రేస్ కేసులో మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నాంపల్లిలోని ఏసీబీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఏసీబీ అధికారులు దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు కేటీఆర్ (ఏ1)తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ (ఏ2), హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డి (ఏ3)కి గురువారం నోటీసులు జారీ చేసింది. జూలై 31న కోర్టులో హాజరుకావాలని తెలిపింది. స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు (ఏ4), యూకేకు చెందిన ఎఫ్ఈఓ సంస్థ (ఏ5)లను కూడా ఏసీబీ ఈ కేసులో నిందితులుగా చేర్చింది. హెచ్ఎండీఏకు చెందిన రూ.55 కోట్లకు పైగా నిధులను విదేశీ సంస్థలకు నిందితులు మళ్లించినట్లు ఏసీబీ అభియోగాలు మోపింది. ఆర్థిక లావాదేవీలు, తదితరాలకు సంబంధించి దాదాపు వెయ్యికి పైగా పత్రాలను కోర్టుకు సమర్పించింది. ఈ మేరకు చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పత్రాల పరిశీలన అనంతరం విచారణకు స్వీకరించనుంది.

**రూ. 54.89 కోట్ల మళ్లింపు ఆరోపణలు**

కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, అర్వింద్‌కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 ఫిబ్రవరిలో హుస్సేన్‌సాగర్ వద్ద ఫార్ములాఈ కార్ రేస్ పోటీలు నిర్వహించారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా నిబంధనలు ఉల్లంఘించి హెచ్ఎండీఏకు చెందిన రూ. 54.89 కోట్లను విదేశీ కంపెనీ ఖాతాల్లోకి మళ్లించారన్నది ఈ కేసులో ప్రధాన ఆరోపణ. కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ నిధుల విషయంలో ఎంఏయూడీ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ 2024 డిసెంబర్ 18న ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా డిసెంబర్ 19న ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పటికే కేటీఆర్ తదితరులు విచారించింది.

## ఉత్తర్ ప్రదేశ్‌లో తుఫాను బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

భదోహిలో 18 మంది, మీర్జాపూర్‌లో 15 మంది, ఫతేపూర్‌లో 10 మంది, ఉన్నావ్, బదాయూన్‌లలో చెరో ఆరుగురు, ప్రతాప్‌గఢ్, బరేలీలలో చెరో నలుగురు, అలాగే సీతాపూర్, రాయ్‌బరేలి, చందౌలీలలో ఇద్దరు చొప్పున మరణించారు. మృతుల కుటుంబాలకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. 24 గంటల్లో ఆర్థిక సాయాన్ని పంపిణీ చేయాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా ఉత్తర్ ప్రదేశ్‌లోని ఐదారు జిల్లాల్లో హోరుగాలి, వర్షం బీభత్సం సృష్టించింది. హోర్డింగులు, రేకుల షెడ్లు కూలిపోయాయి. చాలా ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరియాయి. థండర్ స్క్వాల్ అనేది సాధారణ వర్షం కాదు. ఇది చాలా వేగంతో కదిలే తుఫాను. భూమిపై ఉన్న వేడి గాలి, దానిపై ఉన్న చల్లగాలుల మధ్య ఏర్పడే ఉష్ణోగ్రత వ్యత్యాసాల వల్ల ఇది ఏర్పడుతుంది. ఈ రెండు గాలులు ఢీకొట్టడం వల్ల భారీ క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడుతాయి. ఉరుములు, మెరుపులతో భారీ గాలుల వర్షం ఏర్పడుతుంది. గాలి వేగం గంటలకు 50-100 కి.మీ ఉంటుంది. మే నెలలో ఉత్తర భారతదేశంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటం వల్ల ఇలాంటి తుఫానులు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంటుంది.

## నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డికేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

## సతీశన్ ఆచరణాత్మక రాజకీయవేత్త

న్యూఢిల్లీ/తిరువనంతపురం: కేరళ కొత్త ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై 10 రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు, ఊహాగానాలకు తెరపడింది. సీనియర్ నేత వి.డి.సతీశన్‌కు సీఎం పీఠం కట్టబెట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం గురువారం నిర్ణయించింది. ఇప్పటిదాకా జరిగిన చర్చల ఆధారంగా సతీశన్‌ను కాంగ్రెస్ శాసనసభాపక్ష(సీఎల్పీ) నాయకుడిగా నియమించాలని నిర్ణయించినట్లు కేరళ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ వెల్లడించారు. ఆమె గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, సీనియర్ నేత జైరామ్ రమేశ్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 7న తిరువనంతపురంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో.. రాష్ట్రంలో సీఎల్పికి కొత్త నాయకుడిని నియమించే విషయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పూర్తి అధికారం కట్టబెడుతూ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు

విజయవాడ,మే14 : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయంగా కీలకంగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరగబోయే ఈ ఎన్నికల్లో కూటమి పార్టీల బలం మరోసారి చాటనుంది. ప్రత్యేకంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రాజకీయ ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీలు ఇప్పటికే వ్యూహరచన ప్రారంభించాయి. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనసేన పార్టీ వార్డుల పునర్విభజన, రాజకీయ పరిస్థితులపై విస్తృత స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తోంది. నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లాల వారీ నివేదికలు సమర్పించడం, కూటమి వ్యూహాలపై చర్చించడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పనిచేసిన సాధక్‌లతో పవన్ కల్యాణ్ సమావేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ దృష్టి సారించింది. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వార్డులు, డివిజన్ల పునర్విభజన అంశంపై కీలక సమావేశం నిర్వహించింది. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ భేటీకి పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రానున్న మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రాజకీయ పరిస్థితులు, వార్డుల పునర్విభజన, కూటమి వ్యూహాలపై సమగ్ర చర్చ జరిగింది. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనల మేరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ప్రత్యేక కమిటీలను నియమించారు. ఈ కమిటీలు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా ? గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ ప్రాంతాల వారీగా స్థానిక సంస్థల రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేశాయి. కమిటీ సభ్యులు ఆయా జిల్లాల్లోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో పర్యటించి స్థానిక రాజకీయ పరిస్థితులను పరిశీలించారు. ప్రత్యేకంగా కూటమి బలాబలాలు, వార్డుల పునర్విభజన ప్రభావం, స్థానిక నాయకత్వ పరిస్థితులు, ఓటర్ల ధోరణి, ఎన్నికల వ్యూహాలు వంటి అంశాలపై అధ్యయనం చేసి నివేదికలు సిద్ధం చేశారు. ఈ నివేదికలను నాదెండ్ల మనోహర్‌కు కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సమావేశంలో కూటమి స్ఫూర్తిని కొనసాగిస్తూ స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగింది. తెలుగుదేశం జనసేన, బీజేపీ కూటమి స్థానిక స్థాయిలో కూడా సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల్లోకి వెళ్లే విధానం, స్థానిక నాయకుల సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, కమిటీలు సమర్పించిన నివేదికలను నాదెండ్ల మనోహర్.. పవన్ కల్యాణ్‌కు అందజేయనున్నారు. ఆ నివేదికల ఆధారంగా స్థానిక ఎన్నికలపై జనసేన తుది వ్యూహాన్ని రూపొందించే అవకాశం ఉంది. ఇక జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పనిచేసిన సాధక్‌లతో పవన్ కల్యాణ్ శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. 300కు పైగా సభ్యత్వాలు నమోదు చేసిన సాధక్‌లను పార్టీ హైకమాండ్ ప్రత్యేకంగా గుర్తించి ఈ సమావేశానికి ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ ఇన్‌చార్జులు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొననున్నారు. ఇటీవల జనసేన చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన లభించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు కార్యకర్తలు విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు సమాచారం. ఈ క్రమంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన సాధక్‌లను ప్రోత్సహించేందుకు పవన్ కల్యాణ్ ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

## మరోసారి లాయరైన మమత

కోల్‌కతా/న్యూఢిల్లీ: టీఎంసీ అధినేత్రి, పశ్చి మ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ మరోసారి నల్ల కోటు వేసుకుని కోర్టులో వాదనలు వినిపించారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతర హింస పెచ్చరిల్లిందంటూ ఆరోపించారు. టీఎంసీ కార్యకర్తలు, మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్ సందర్భంగా అక్రమాలు జరిగాయంటూ ఫిబ్రవరిలో మమత నల్లకోటు ధరించి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడం తెల్సిందే. కాగా, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన మే 4వ తేదీ నుంచి టీఎంసీ పార్టీ కార్యాలయాలు, కార్యకర్తలపై దాడు లు జరుగుతున్నాయని సిర్పన్యా బందోపా ధ్యాయ వేసిన పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పౌల్ సారథ్యంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఎంపీ కల్యాణ్ బెనర్జీ కుమారుడైన సిర్పన్యా బందోపాధ్యాయ ఇటీవల ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. హైకోర్టులో మొదటిసారిగా హాజరైన మమత.. కల్యాణ్ బెనర్జీకి తోడుగా వాదనలు వినిపించారు. దాడులకు పాల్పడే వారి నుంచి ప్రజలను కాపాడాలని హైకోర్టు ను కోరారు. ఎన్నికల అనంతరం జరిగిన దాడుల్లో కనీసం 10 మంది చనిపోగా, 160 మంది టీఎంసీ కార్యాలయాలను ధ్వంసం చేశారని, కనీసం 2 వేల హింసాత్మక ఘటనలు నమోదయ్యాయని చెప్పారు. చేపలు, మాంసం దుకాణాలనూ లక్ష్యంగా చేసుకున్నారన్నారు. కోల్‌కతాలో అక్రమ కట్టడాలను కొత్తగా వచ్చిన సువేందు అధికారి ప్రభుత్వం కూల్చివేస్తుండటాన్ని మమత ప్రస్తావిస్తూ 'యూపీ మాదిరిగా బెంగాల్ బుల్‌డోజర్ రాష్ట్రం కాదు'అని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. స్పందించిన ధర్మాసనం.. క్షేత్రస్థాయిలో శాంతిభద్రతలను తప్పనిసరిగా కాపాడాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హింసాత్మక వాతావరణంలో ఇళ్లు వదిలి వెళ్లిపోయిన వారు తిరిగి సురక్షితంగా చేరుకునేందుకు అనువైన వాతావరణం కల్పించాలని కోరింది. ఈ విషయంలో పార్టీలకతీతంగా వ్యవహరించాలంది. మూడు వారాల్లోగా అఫిడవిట్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## తైవాన్ కోసం యుద్ధానికైనా సిద్ధమే!

బీజింగ్: తైవాన్ విషయంలో చైనా అధినేత షీ జిన్‌పింగ్ తన మనసులోని మాటను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నేరుగా చెప్పేశారు. తైవాన్‌ను ఎప్పటికైనా చైనాలో విలీనం చేసుకోక తప్పదని పరోక్షంగా స్పష్టంచేశారు. ఈ విషయంలో ఎవరు అడ్డుతలిగినా లెక్కచేయబోమని పేర్కొన్నారు. తైవాన్ అంశంలో సరిగ్గా వ్యవహరించకపోతే చైనా, అమెరికాల మధ్య వివాదాలు, తీవ్ర సంఘర్షణలు తలెత్తవచ్చని ట్రంప్‌తో జిన్‌పింగ్ అన్నారు. తైవాన్ కోసం యుద్ధానికైనా సిద్ధమని సంకేతాలిచ్చారు. రాజధాని బీజింగ్‌లో ట్రంప్, జిన్‌పింగ్ గురువారం సమావేశమయ్యారు. ఇరాన్ యుద్ధం, ఇంధన భద్రత, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై దాదాపు రెండు గంటలపాటు విస్తృతస్థాయిలో చర్చించుకున్నారు. ప్రపంచ ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకొని హార్మూజ్ జలసంధిని వెంటనే తెరవాల్సిన అవసరం ఉందని ఇరువురు నేతలు ఉమ్మడిగా తేల్చిచెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్ 24న వైట్‌హౌస్‌ను సందర్శించాలంటూ జిన్‌పింగ్ దంపతులను ట్రంప్ ఆహ్వానించారు. నిర్మాణాత్మక ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకోవడమే ధ్యేయంగా చైనా, అమెరికాలు ఒక నూతన విధానంపై అంగీకారానికి వచ్చాయని జిన్‌పింగ్ పేర్కొన్నారు. వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన నిర్మాణాత్మక చైనాఅమెరికా సంబంధాలను నిర్మించాలనే కొత్త విధానంపై ట్రంప్‌తో ఏకీభవించానని ఉద్ఘాటించారు. ఈ నూతన విధానం రాబోయే మూడేళ్లు, ఆ తర్వాత కూడా ద్వైపాక్షిక సంబంధాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తుందని, దీనిని ఇరు దేశాల ప్రజలు, అంతర్జాతీయ సమాజం కూడా స్వాగతించాలని చెప్పారు. చైనాఅమెరికా సంబంధాల్లో తైవాన్ సమస్య అత్యంత ముఖ్యమైన అంశంగా మిగిలి ఉందని వ్యాఖ్యానించారు. ఈ సమస్యను సరిగ్గా పరిష్కరిస్తే ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో స్థిరత్వం నెలకొంటుందని.. లేనిపక్షంలో సంఘర్షణలను ఎదుర్కోవాల్సి రావొచ్చని, ద్వైపాక్షిక సంబంధాలు దారుణంగా దెబ్బతింటాయని జిన్‌పింగ్ వెల్లడించారు. అందుకే తైవాన్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని అమెరికాకు సూచించారు.

## ఒకే ఒక్క ఫొటోతో రూమర్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన కొడాలి నాని

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని తన రాజకీయ భవిష్యత్తుపై కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి ఒక్క ఫొటోతో తెరదించారు. ఆయన బీజేపీలో చేరబోతున్నారంటూ వచ్చిన వార్తలకు చెక్ పెడుతూ, బుధవారం తాడేపల్లిలోని నివాసంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశం తర్వాత ఆయన స్వయంగా సోషల్ మీడియాలో ఫొటోను పంచుకోవడంతో పార్టీ మార్పు చర్చకు ముగింపు పడినట్లయింది.2024 ఎన్నికల ఫలితాల తర్వాత కొడాలి నాని రాజకీయంగా పెద్దగా క్రియాశీలకంగా కనిపించలేదు. మధ్యలో అనారోగ్య సమస్యలతో ముంబైలో చికిత్స తీసుకుని కోలుకున్నారు. ఆ తర్వాత కూడా ఆయన గుడివాడ నియోజకవర్గానికి, ఏపీ రాజకీయాలకు కొంత దూరంగానే ఉన్నారు. ఈ క్రమంలో మార్చి నెలలో మహారాష్ట్రకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మాతే కుటుంబంతో కలిసి శ్రీకాళహస్తి, తిరుమల, విజయవాడ కనకదుర్గ ఆలయాలను సందర్శించారు. బీజేపీ ఎమ్మెల్యేతో కలిసి ఆయన ఆలయాలను దర్శించుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో కొడాలి నాని వైసీపీని వీడి, కాషాయ కండువా కప్పుకోవడం ఖాయమంటూ మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దఈ ఊహాగానాలకు సమాధానం ఇచ్చేలా కొడాలి నాని తాజా అడుగు వేశారు. జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశానని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చించామని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ భేటీతో తాను వైసీపీని వీడేది లేదని, తన ప్రయాణం జగన్ వెంటేనని ఆయన పరోక్షంగా స్పష్టమైన సంకేతాలు పంపారు. దీంతో ఆయన పార్టీ మార్పుపై జరుగుతున్న ప్రచారానికి పూర్తిగా అడ్డుకట్ట పడింది.



# మూడు కుటుంబాలను పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం చేసిన మురళీకృష్ణం రాజు

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,14:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఒమ్మంగి గ్రామంలో వైయస్సార్ సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పర్యటించి అనారోగ్యంతో బాధపడుతున్న మూడు కుటుంబాలను పరామర్శించారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు.మొదటగా ఇటీవల కాలంలో కాలు, చేయి లాగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉల్లిశెట్టి కామరాజు నివాసానికి వెళ్లిన మురళీకృష్ణం రాజు, వారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చికిత్స కోసం ధైర్యంగా ముందుకు సాగాలని సూచిస్తూ రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. త్వరలోనే ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించారు.అనంతరం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వార రత్నంను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ అవసరాల కోసం రూ.5,000 నగదు సాయం అందజేసి ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తరువాత నొక్కు నూకరాజు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతూ ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి తోడుగా నిలుస్తూ మరో రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ విధంగా మూడు




కుటుంబాలకు కలిపి మొత్తం రూ.15,000 సహాయం అందించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు నాయకులు ముందుండి సహాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటూ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని పేర్కొన్నారు. మురళీకృష్ణం రాజు చేసిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ పరిస్థితిని తెలుసుకుని స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఆయన సేవా భావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు, ముమ్మిడి వీరబాబు, తోలేటి శేఖర్, గంట లచ్చబాబు (బుజ్జి), సుంకర తమ్మారావు, గంట చిట్టిబాబు, నార్లంక వెంకన్నబాబు, మిత్తన వీరబాబు, శైలు నాగేశ్వరరావు, బుర్రే సూరిబాబు, దారా నూకరాజు, దేశెట్టి శ్రీను, వానిగంటి నాగేశ్వరరావు, ఉలిశెట్టి బుజ్జి, సాధనల అర్జునుడు, చుక్కల శ్రీను, వారా బాలరాజు, చెవల వెంకన్న, ముమ్మిడి రాంబాబు, షేక్ సత్తిబాబు, వారా దాసు, బొల్లు నాగేశ్వరరావు, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవఐక్యవేదిక సభను జయప్రదం చేయండి

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,14:-** జగ్గంపేట లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈనెల 26న జరగబోయే పరిణయ ఫంక్షన్ హాల్ ను దళిత క్రైస్తవ ఐక్య నాయకులుతో కలిసి పర్యటించడం జరిగింది. తదనంతరం కుండా జాన్ వెస్లీ నివాసం వద్ద పత్రికల విలేకరులసమావేశంఏర్పాటుచేసి ముమ్మిడివరపు సుబ్బారావు మాట్లాడుతూ దళిత క్రైస్తవ ఐక్యవేదిక కార్యక్రమానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, దళాధిపతి విజయ్ కుమార్, పీవీ సునీల్ కుమార్ 26వ తేదీన జగ్గంపేట రానున్నారు. 1950 ఆర్టికల్ సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఆర్డర్ ను రద్దు చేయాలని ఈ యొక్క సభ ద్వారా మాల మాదిగలు దళిత క్రైస్తవులు అందరూ ఏకం అవ్వాలని ఒక మతంపేరుచెప్పి... .200సంవత్సరాల నుండి గుడిలకుదూరం చేశారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండ జాన్ వెస్లీ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ తీర్పువలనమాల, మాదిగ,దళితనాయకులుఅందరుఏకమవ్వవలసిన పరిస్థితివచ్చిందని అన్నారు. అలాగే బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు మాదిగ మాల అనే బేధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా దళిత క్రైస్తవులు అందరూ ఒకే తాటిపైకి వచ్చి మీ విబేధాలుపక్కన పెట్టాలని దళిత క్రైస్తవులు లకు ఎస్సీ హోదా కల్పించాలని లేనిపక్షంలో



ఈ రాష్ట్ర ప్రజలంతా వారి వారి మతాల కులాల మధ్య వర్గ విభేదాలను తొలగించాలని రాజ్యాంగం వారికి నచ్చిన మతాన్ని స్వీకరించని అటువంటి రాజ్యాంగాన్ని పక్కదో పట్టిస్తున్న ఈ మత భావద్వీపం గల నాయకులకు బుద్ధి చెప్పే విధంగా దళితులంతా కలిసి రావాలని. ఈ యొక్క దళిత క్రైస్తవ ఐక్యవేదికను జయప్రదం చేయవలసిందిగా మాల మాదిగ దళిత క్రైస్తవులందరినీ కోరుకుంటున్నాను అన్నారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇంచా ర్జ సాదే నరేంద్రబాబు మాట్లాడుతూ దళిత క్రైస్తవ ఐక్యవేదిక సభను దళిత క్రైస్తవులు మాల మాదిగ అందరూ ఏకదాటిపై వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.హాలో క్రైస్తవ చలో జగ్గంపేట ఈ కార్యక్రమంలో జాతీయ ముఖ్య సలహాదారులు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జగ్గంపేటనియోజకవర్గందూలపల్లి వెంకటరమణ కాకినాడ జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు అనంతవరపు రాజు మండల నియోజవర్గ డివిజన్ జిల్లాఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# చింతలూరులో మాజీ ఎమ్మెల్యే పర్వత పర్యటన

## వివాహా వేడుకకు హాజరై వధూ వరులను ఆశీర్వదించిన పర్వత

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,14:-** ప్రత్తిపాడు మండలంలోని చింతలూరు గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మైలపల్లి సత్యనారాయణ,రత్నం తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.గ్రామంలోని పరిస్థితులపై ఆయన నాయకులను అడిగి తెలిసుకున్నారు.అనంతరం మైలపల్లి విశ్వాస్ రాజు,విజయ్ కుమారి ఇంటి వద్ద జరుగుతున్న వినయ్ కుమార్,జెస్సి జాయ్ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే పర్వత హాజరయ్యారు.నూతన దంపతులను ఆశీర్వదించి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎం విశ్వాస్ రాజు ఇంటి వద్ద నిర్వహించిన శుభ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,నాయకులు గుడాల వెంకటరత్నం,సీఆర్పీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్,ఊబ కృపావరం,జి సుందర్రావు,పాస్టర్లు ఎలేషా కాళీ, డి.సాలెంరాజ్,ఎం నాని బాబు,సామ్యూల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల వెంకయ్యమ్మ కుటుంబానికి బియ్యం బస్తా అందుజేత



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,14:-** పట్టణంలోని గొల్లలమెట్ట వీధిలో ఇటీవల ముత్యాల వెంకయ్యమ్మ అనే వృద్ధురాలు మృతి చెందడంతో ఆ కుటుంబానికి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సభ్యులు 25 కేజీల బియ్యం బస్తాను ఇచ్చి ఆర్థిక సాయం చేశారు.ఈ మేరకు వివేకానంద సేవా సమితి ట్రెజరర్ అడప శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీగా పనిచేస్తున్న గొడతా రాజు నిరుపేద వృద్ధురాలు మృతి చెందింది అనే సమాచారం ఇవ్వడంతో ఆమె పెద్దరోజు కార్యక్రమం నిమిత్తం బియ్యం బస్తాను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు,జుత్తుల శ్రీను, సునీల్,ముత్యాల సత్తిపండు,వృద్ధురాలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పుష్కరాల ఏర్పాట్లుపై సమీక్ష



**తాళ్లపూడి, వజ్ర భారతి మే 14:** తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయం పై ఎంపీడీఓ ఎస్.వేణుగోపాలరెడ్డి ఆధ్వర్యంలో పుష్కరాల పనులు పై సమీక్ష ను నిర్వహించారు. ముఖ్యన్గా పుష్కర స్నానాలు కు వచ్చే భక్తులు కొరకు గోధావరి రేవుల్లో చేపట్టాల్సిన పనులు, అవసరాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ తో పాటు డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ తిలక్, ఆర్.ఐ. రామకృష్ణ, పలు గ్రామాల కార్యదర్సులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతిలో ఉపాధి హామీ పనులు



**కోటనందూరు, మే 14, వజ్రభారతి:** జలధార – జల హారతి పథకంలో పంట కాలువల శుభ్రపరిచి పూడిక తీయుటకు ఉపాధి కూలీచే పనులు చేపట్టినట్లు ఎంపీడీవో మరియు ఎన్ఆర్ఈజీఎస్ ప్రోగ్రాం అధికారి పి వెంకట నారాయణ తెలియజేశారు. కాకినాడ జిల్లా, కోటనందూరులో కామినీడి కాలువ, దిగువాల కాలువలలో ముండ్ల తుప్పలను తొలగించి కాలువలలో పూడిక తీయటం వలన సుమారు 700 ఎకరాలు సాగవుతుందని, ఈ ఖరీఫ్ సీజన్ కి ముందు ఈ కాలువలు శుభ్రపరిస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, కాలువ పనులు చేయుట వలన కేఏ మల్లవరం, కోటనందూరు, కే వో అగ్రహారం, బొద్దవరం, అర్తమూరు, జగన్నాథపురం, ఇందుగపల్లి,తాటిపాక, పోలవరం గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. జలధార – జల హారతి పథకంలో కామినీడి కాలువకు 3 లక్షల 15 వేలు దిగువాలా కాలువకు 4 లక్షల 25 వేలు నిధులు విడుదల చేశారని, ఈ నిధులతో ఉపాధి కూలీలచే పనులు చేపట్టినట్లు ఎంపీడీవో పి వెంకటనారాయణ తెలియజేశారు.

# కార్మిక సంఘం 30వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీ ఎన్నిక

**భీమవరం, వజ్రభారతి, మే 14:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 30 వ రాష్ట్ర మహాసభలలో పశ్చిమగోదావరి జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జక్కం శెట్టి సత్యనారాయణ. రాష్ట్ర కమిటీ సభ్యులుగా బాతిరెడ్డి జార్జి,బల్ల చిన వీరభద్రరావు లు. ఎన్నికైనట్లు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 30వ రాష్ట్ర మహాసభలు మే 11.12. 13 తేదీలలో అమలాపురం గంగరాజు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ మహాసభకు జిల్లా నుండి ఎంపికైన ప్రతినిధులు హాజరయ్యారని చివరి రోజైన 13వ తేదీన నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ 21 మంది తో పాటు మరొక 55 మంది మొత్తం 76 మందితో రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించబోయే కర్తవ్యాలను రూపొందించడం జరిగింది ప్రధానంగా ఉపాధి హామీ సమస్యలపై ఈ నెల 20 నుండి 25 వరకు గ్రామ సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని మహాసభ పిలుపునిచ్చింది. ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇల్లు బుల్డోజలతో కూల్చి వేస్తున్న దానిపై ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చింది. ప్రభుత్వం ఇస్తానన్న మూడు సెంట్లు ఇంటి స్థలం కొరకు పోరాడాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని, ప్రభుత్వ స్థలాల్లో పెద్దలు అనుభవిస్తున్న కొబ్బరి చెట్లను పేదలకు పంపిణీ చేయాలని,రానున్న వేసవిలో త్రాగునీరు సమస్య పైన కార్యక్రమాలు నిర్వహించాలని మహాసభలో నిర్ణయించినట్లు సత్యనారాయణ తెలిపారు.







# ప్రజలు సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలి

## అధిక లోడుతో వెళుతున్న వాహన డ్రైవర్లకు ఎస్సై కౌన్సిలింగ్

**కోటనందూరు, మే 14, వజ్రభారతి:** కాకినాడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డిఎస్పి ఎ.బి.జి. తిలక్ మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు పర్యవేక్షణలో, కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్సై టి. రామకృష్ణ తన సిబ్బందితో కలిసి ఈరోజు కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుతం అధిక లోడుతో ఆటోలు మరియు గూడ్స్ వాహనాలలో ప్రయాణికులను తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో, కోటనందూరు సెంటర్ వద్ద గూడ్స్ వాహనాలు, బొలెరో వాహనాల డ్రైవర్లు మరియు ప్రయాణికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాలలో అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, గూడ్స్ వాహనాలలో ప్రయాణించడం ప్రమాదకరమని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని డ్రైవర్లు మరియు ప్రజలకు సూచించారు.అలాగే ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని ఎస్సై టి రామకృష్ణ తెలియజేశారు.




## మాజీ ఎంపిపి కోట్నిస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి

తాళ్లపూడి, వజ్ర భారతి మే 14: కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేస్వరరావు తాళ్ళపూడి మండలం లో పలు పరామర్శ కార్యక్రమాలకు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి హాజరయ్యారు. పైడిమెట్ట లో టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ కొప్పాక కోట్నిస్ మాతృమూర్తి కొప్పాక కృపమ్మ ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తో పాటు మద్దిపట్ల శివరామ కృష్ణ, కంఠమణి రామకృష్ణ, మరియు ఏ ఎం సి డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్,పెనుమాక జయరాజు, వేమగిరి వెంకట్రావు మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుగ్గలి చెరువులో అక్రమ మట్టి తరలింపు

**అధికారుల అనుమతులు లేకుండానే రియల్ ఎస్టేట్ ప్లాట్లకు మట్టి తరలింపు**




**తుగ్గలి మే 14 ( వజ్ర భారతి న్యూస్ ) :** తుగ్గలి మండల కేంద్రంలోని చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. జేసీబీలు, ట్రాక్టర్ల సహాయంతో చెరువులోని మట్టిని భారీగా తవ్వి, సమీపంలోని రియల్ ఎస్టేట్ ప్లాట్లకు తరలిస్తున్నట్లు సమాచారం. స్థానికుల కథనం ప్రకారం, ఈ మట్టి తరలింపుకు సంబంధించి వీఆర్వో, ఎమ్మార్వో, ఇరిగేషన్ శాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలుస్తోంది. రాత్రి వేళల్లో కూడా ట్రాక్టర్ల రాకపోకలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. చెరువు భూభాగం దెబ్బతినడంతో భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవచ్చని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణానికి నష్టం కలగడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి కూడా నష్టం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, అక్రమ మట్టి తరలింపును నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు 'మీకోసం' కార్యక్రమానికి తుని విచ్చేస్తున్న జిల్లా కలెక్టర్



**కోటనందూరు,మే 14, వజ్రభారతి:** కాకినాడ జిల్లా,తుని నియోజకవర్గ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ నేరుగా మీ ముందుకు వస్తున్నారు. మే నెల 15వ తేదీ శుక్రవారం తుని మండల పరిషత్ కార్యాలయం వేదికగా నిర్వహించనున్న 'మీ కోసం' కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారి స్వయంగా అందుబాటులో ఉంటారని ఎంపీడీవో మరిడయ్య వెల్లడించారు. వివిధ ప్రభుత్వ పథకాలు, వ్యక్తిగత సమస్యలు లేదా సామాజిక ఫిర్యాదులు ఏవైనా సరే, ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు కోరుతున్నారు. మీ సమస్య ఏదైనా, పరిష్కారం దిశగా అడుగులు వేయడానికి ఈ శుక్రవారం తుని ఎంపీడీవో కార్యాలయానికి తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## తామరాడలో ద్వారపూరెడ్డి వారి వివాహ వేడుకకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

**కిర్లంపూడి,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మే, 14:-** కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో ద్వారపూరెడ్డి గంగ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వరుడు గంగని ఆశీర్వధించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.. ఈ కార్యక్రమంలో అనుకుల శ్రీకాంత్, తుంగపల్లి గోవింద్,మాదారపు వీరబాబు,ద్వారపరెడ్డి ప్రసాద్,చిట్నీడి రాంబాబు, గంధం సోల్మన్ రాజ్,తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# వాహనాల వినియోగంపై ఎమ్మెల్యే రాధాకృష్ణ కీలక నిర్ణయం

### స్థానికంగా జరిగే కార్యక్రమాలకు బైక్ పై హాజరవుతానని వెల్లడి

### ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకోవాలని హితవు

**తణుకు, వజ్రభారతి, మే 14:** పశ్చిమ ఆసియా సంక్షోభం నేపథ్యంలో పెట్రోలు డీజిల్ ఆదా చేసేందుకు వాహనాల వినియోగం తగ్గించనున్నానని తణుకు ఎమ్మెల్యే ఆరెమెల్లి రాధాకృష్ణ వెల్లడించారు. గురువారం తణుకులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంధనం ఆదాపై నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ వారి కాన్వాయ్ లోని వాహనాలను తగ్గించడం స్ఫూర్తిదాయకం అన్నారు. పర్యావరణాన్ని కాపాడే విధంగా ఇంధనం పొదుపు చేసే లాగా తీసుకున్న చర్యలను స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరిలోని ఇంధనం ఆదా చేసే విధంగా రోజు వారి చేసే ప్రయాణంలో మార్పులు చేసుకోవాలని కోరారు. తణుకు పట్టణంలోని కారుకు బదులుగా స్కూటర్ పై తిరిగే విధంగా ప్రణాళికలు చేపట్టానని తెలిపారు. నా



దేశం నా బాధ్యత అంటూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు అందుకు అనుగుణంగా ప్రతి వారం ఇంధనం ఆదా చేసే విధంగా వాహనాల వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని కోరారు. వాహనాల వాడకాన్ని పూర్తిగా మాని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యానికి చేరుకునే విధంగా ప్రధాని ఇచ్చిన



పిలుపులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. తణుకు పట్టణంలో జరిగే అన్ని కార్యక్రమానికి బైక్ పై హాజరయ్యేందుకు నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపును పాటించాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ కోరారు.

# దేవాలయాల అభివృద్ధికి కూటమి నిధులు కేటాయింపు

### చిన్న దేవాలయాల ధూపదీప నైవేద్యాలకు సహకారం

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి

### ఉమా సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**తణుకు, వజ్రభారతి, మే 14:** దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వాటి అభివృద్ధికి ప్రణాళికలు చేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శ్రీ నాగ మాంబ దేవి సమేత ఉమా సిద్దేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్తల మండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. చైర్మన్ ఈశ్వర ప్రసాదుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మకర్తల మండలి సహకారంతో ఆలయం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శివాలయాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా





చర్యలు చేపట్టాలని కోరారు. సిద్దేశ్వర స్వామి వారి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచిందని ఎంతోమంది భక్తులకు నమ్మకం కలిగించే పాతవూరులోని ప్రత్యేక స్థానం కలిగిన ఈ దేవాలయాన్ని బలంగా విశ్వసిస్తారని చెప్పారు. ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపే విధంగా కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం సిజిఎఫ్ నుంచి నిధులను కేటాయించడం తోపాటు రాష్ట్రంలోని చిన్నపాటి దేవాలయాలను అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ధూప దీప నైవేద్యాలకు చిన్న దేవాలయాలకు నిర్వహణ నిమిత్తం నెలకు రూ. 10 వేలు చొప్పున, పెద్ద దేవాలయాలకు అభివృద్ధికి సిజిఎఫ్ నిధులను గతంలో ఎన్నడూ లేని వధంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌర్య వరల్డ్ రికార్డుకు అధికారిక గుర్తింపు!

### అరుదైన ఘనతను అంతర్జాతీయ పత్రిక నాన్-ఒలింపిక్ టైమ్స్ ద్వారా...

### ప్రకటించిన నోబుల్ వరల్డ్ రికార్డు సంస్థ

**నల్లజర్ల, వజ్రభారతి,మే 14:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా ఘంటావారిగూడెం కు చెందిన రెండున్నరేళ్ళ చిన్నోడు మౌర్య వీరబత్తిన సాధించిన "నోబుల్ వరల్డ్ రికార్డు" ను ధృవీకరిస్తూ నోబుల్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ఈ అరుదైన ప్రపంచ స్థాయి విజయాన్ని అంతర్జాతీయ పత్రిక "నాన్-ఒలింపిక్ టైమ్స్" లో మౌర్య ఫోటోతో సహా రికార్డు వివరాలను ప్రత్యేక కథనంగా ప్రచురించింది. ఈ అధికారిక ప్రకటనలోని అంశాలను గురించి మౌర్య తల్లి రాణీ గురువారం మీడియాకు వివరిస్తూ, కేవలం 57 సెకన్లలో భారత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో సహా ఉత్తర, దక్షిణ అమెరికా దేశాల పేర్లను వల్లె వేయడం ద్వారా ఈ ప్రపంచ రికార్డు తన కుమారుడు మౌర్య కు దక్కిందని గర్వంగా చెప్పారు. ఈ విధంగా అతి చిన్న వయస్సులో ఇలా గుర్తించడం అసాధారణ జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, భౌగోళిక పరిజ్ఞానంకు ప్రతీకని నోబుల్ ప్రపంచ రికార్డు సంస్థ కొనియాడిందని పేర్కొన్నారు. తన కుమారుడికి ప్రపంచస్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషంగా వుందని రాణీ చెబుతూ, తన కుమారుడు కొచ్చిన ప్రపంచ రికార్డు అవార్డును మా శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు.




**సన్మాన చిత్రాలు విడుదల:** కాగా, నోబుల్ సంస్థ విడుదల చేసిన అధికారిక ఫోటోల్లో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మౌర్య వీరబత్తిన కి వరల్డ్ రికార్డు సర్టిఫికెట్, మెడల్ అందజేస్తున్న దృశ్యాలు ఉన్నాయి. కుటుంబ సభ్యులు, ప్రముఖులతో కలిసి మౌర్య దిగిన గ్రూప్ ఫోటోలను కూడా నాన్ ఒలంపిక్స్ టైమ్స్ అంతర్జాతీయ పత్రికలో నోబుల్ సంస్థ ప్రచురించింది.

**ఆనందం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి:** నోబుల్ వరల్డ్ రికార్డ్స్ లాంటి అంతర్జాతీయ సంస్థ తమ గోపాలపురం శాసనసభ నియోజకవర్గ చిన్నోడు మౌర్యని గుర్తించడం తనకెంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే మద్దిపాటి ఆనందం వ్యక్తం చేశారు. నోబుల్ ప్రపంచ రికార్డు సంస్థ అధికారికంగా ఫోటోలు విడుదల చేయడం ద్వారా మౌర్య కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటారని ఎమ్మెల్యే కొనియాడారు. ఇదిలావుండగా, వరల్డ్ రికార్డు విజేత మౌర్య ప్రతిభకు పట్టం కట్టే విధంగా ప్రభుత్వపరంగా 5 సెంట్లు నివేశన స్థలాన్ని బహుమతిగా ఇస్తున్నట్టు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రకటించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. తమ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి రాణీ కుమారునికి వరల్డ్ రికార్డు దక్కడం తమ శాఖకే గర్వంగా వుందని వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ పేర్కొన్నారు.



## బంగారం భద్రం... అప్రమత్తతే రక్షణ కవచం....

### ప్రత్తిపాడు సిఐ బి. సూర్య అప్పారావు

**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే. వీరబాబు మే :- 14 :** ఆభరణాల రక్షణలో ఏ పొరపాటు తగదని పెరుగుతున్న బంగారం ధరల నేపథ్యంలో వ్యాపార సంస్థలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు స్పష్టం చేశారు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారుల పర్యవేక్షణలో అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో బ్యాంకులు నగల దుకాణాలు మరియు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల నిర్వాహకులతో గురువారం ఒక ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ బి సూర్య అప్పారావు మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకమే పెట్టుబడిగా సాగే ఈ వ్యాపారాల్లో భద్రత ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉండాలని సూచించారు ప్రతి సంస్థ తప్పనిసరిగా అత్యాధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మరియు అలారం సిస్టం పెట్టుకోవాలని బంగారు పెట్టుకొనుటకు చెస్టులు ఏర్పాటు చేసుకోవాలని మరియు రాత్రిపూట సెక్యూరిటీ గార్డు నియమించుకోవాలని వారికి తెలిపి సంబంధిత నోటీసులు జారీ చేయడమైనది బంగారం రేట్లు బాగా పెరుగుతున్నాయి కావున దానితోపాటు ప్రజల యొక్క బంగారం వారి వద్ద ఉన్నందున వారిని మరింత జాగ్రత్తలు తీసుకోవాలని తెలపడం అయినది ఈ కార్యక్రమంలో అన్నవరం ఎస్సైలు శ్రీ హరి బాబు ప్రసాద్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## చాగలమర్రి మండల హెడ్ కోటర్ లో నూతన గ్రంథాలయం ప్రారంభించిన ఆళ్లగడ్డ నియోజకవర్గం
# శాసనసభ్యులు భూమా అఖిలప్రియ
### కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర



**తుగ్గలి మే 14 (వజ్ర భారతి న్యూస్)**: ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండల హెడ్ కోటర్ లో గురువారం రోజు నూతన గ్రంథాలయమును ప్రారంభించిన ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు భూమా అఖిలప్రియ ప్రారంభించారు వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తా యన్నారు. గ్రంథాలయాల్లోని పుస్తకాలు చదివి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు ఉద్యోగాలు పొందామన్నారు విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను అందరూ ఉపయోగించుకొని లబ్ధి పొందాలని ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి ప్రమాద భీమా భరోసా కల్పించిన బొరగం శ్రీనివాసులు..



**పోలవరం మే 14 (వజ్ర భారతి):** కష్టకాలంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ నాయకత్వంలో ప్రతి కార్యకర్త సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అన్నారు.పార్టీ కోసం ఎంతో సేవ చేసిన గూటల గ్రామానికి చెందిన దివంగత టిడిపి కార్యకర్త నున్న రాంబాబు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూటీడీపీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ ఆదేశాలతో గురువారం నామినీ అయిన రాంబాబు భార్య లక్ష్మీ అనూష కు బొరగం శ్రీనివాసులు ఐదు లక్షల రూపాయలు ప్రమాద భీమా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ అధ్యక్షులు పాపోలు రాత్తయ్య,మండల తెలుగు యువత అధ్యక్షుడు పీవీవి సత్యనారాయణ, ఏనుగుల శ్రీను,ఎలీప్ అచ్చిబాబు, నున్న నరసన్న, కొవ్వెటి ముస్కలయ్య, సంబ సత్యనారాయణ,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నరు

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

**పుట్టపర్తి ఎయిర్ ఫోర్స్ శంకుస్థాపన కార్యక్రమానికి భారీగా తరలిరావాలి.**

**మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి పిలుపు.**

**అమడగూరు,వజ్ర భారతి మే14:-** పుట్టపర్తిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే ఎయిర్ ఫోర్స్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.మండలంలోని వెలుగు మహిళలు,ఎనర్జీఎస్ సిబ్బంది,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి తరలిరావాలని ఆయన కోరారు.ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు గోపాల్ రెడ్డి వెల్లడించారు.శుక్రవారం ఉదయం 6 గంటలకు ఆయా గ్రామాల నుంచి బస్సులు బయలుదేరి నేరుగా పుట్టపర్తి కార్యక్రమ స్థలానికి చేరుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి,పరిశ్రమల ప్రగతి,యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.పుట్టపర్తిలో జరగనున్న ఎయిర్ పోర్స్ శంకుస్థాపన కార్యక్రమం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పర్యటన బస్సుల ఏర్పాట్లను ఎంపీడీవో లోక మల్లికార్జున రెడ్డి,ఏపీవో మధుసూదన్ రెడ్డి,ఐకేపీ ఏపీఎం భారతి,వెలుగు సిబ్బంది,ఆయా శాఖల అధికారులు పర్యవేక్షించారు.



### నూతనంగా ప్రారంభించిన గుంతకల్--మార్కాపురం రైళ్లను
# తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలి
### రైల్వే స్టాపింగ్,రిజర్వాయర్ నిర్మాణం కోసం ఎంపీ,ఎమ్మెల్యేలను కలిసిన తుగ్గలి నవీన్ రెడ్డి



**తుగ్గలి మే 14 (వజ్ర భారతి న్యూస్):** ఈనెల 12వ తేదీన నూతనంగా ప్రారంభించిన గుంతకల్ -- మార్కాపురం (57407), మార్కాపురం-- గుంతకల్ (57408) రైళ్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని కర్నూలు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజుకు,పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శాంబాబుకు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి గురువారం రోజున వారి స్వగృహాలకు వెళ్లి వారిని ఘనంగా సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు.సుదూర ప్రాంతాల ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్ నందు రైల్వే సేవలను ఎంతో వినియోగించుకుంటున్నారని, ఆస్పత్రులకు వెళ్లేవారు రైల్వే సేవలను చక్కగా వినియోగించుకుంటున్నారని ఆయన తెలియజేశారు.తుగ్గలి రైల్వే స్టేషన్ నుండి టికెట్ల రూపంలో రైల్వేకు మంచి ఆదాయం కూడా వస్తుందని ఆయన తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ,ఎమ్మెల్యే లు తుగ్గలి నందు రైలు ఆగేలా తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సంబంధిత రైల్వే అధికారులతో ఫోన్ నందు మాట్లాడి తుగ్గలి నందు ఆ రైళ్లను ఆపాలని రైల్వే అధికారులకు సూచించినట్లు బిజెపి నాయకులకు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.అదేవిధంగా పత్తికొండ,మద్దికేర,తుగ్గలి మండలాల రైతులు,ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ నిర్మాణం కొరకు ఎంపీ,ఎమ్మెల్యేలకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ రిజర్వాయర్ అంశాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లి మూడు మండలాల ప్రజల నీటి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీ,ఎమ్మెల్యేలను కోరినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా శుక్రవారం రోజున గుంతకల్ మార్కాపురం రైలు నిలుపుదల విషయంపై గుంతకల్ డిఆర్ఎం ను కలసి మర్యాదపూర్వకంగా కలిసి తుగ్గలి గ్రామ ప్రజల తరఫున గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయునట్లు బిజెపి నాయకులు నవీన్ రెడ్డి తెలియజేశారు. తుగ్గలి నందు రైలు నిలుపుదల కొరకు, రిజర్వాయర్ నిర్మాణంతో త్రాగు మరియు సాగు నీరు సమస్య లేకుండా ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తానని తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి తుగ్గలి మండలాధ్యక్షులు లక్ష్మన్న,మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణస్వామి, అనిల్ రెడ్డి,ఆటో యూనియన్ లీడర్ శేఖర్,సాలప్ప, గౌడ్,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన దివ్యాంగులు ఆర్థిక స్వశక్తితో ఎదగాలి





**కోటనందూరు,మే 14, వజ్రభారతి:** విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులు ఆర్థిక స్వశక్తితో ఎదగాలని ప్రభుత్వవిఫ్ యనమల దివ్య ఆకాంక్షించారు. కాకినాడ జిల్లా, తుని మండలం, తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన విభిన్నప్రతిభావంతుల ఆత్మీయ సభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య, సీనియర్ నేత యనమల రాజేష్ లతో హాజరయ్యారు.అనంతరం మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుని నియోజకవర్గ పరిధిలోని 9 మంది దివ్యాంగులకు లక్షా 20 వేల రూపాయల విలువ చేసే మూడు చక్రాల స్కూటీలను ఎమ్మెల్యే యనమల దివ్య పంపిణి చేసారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రోత్సహకాలను అందిపుచ్చుకుని దివ్యాంగులు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని ఆమె కోరారు.2 సంవత్సరాలలో 391 మందికి 2 కోట్ల 90 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం.3 కోట్లకు చేరువలో సీఎం సహాయనిధి సహాయం అన్నార్తులను ఆదుకోవడంలో ముందు వరుసలో నిలిచి, ప్రజల మన్ననలు పొందారు తుని ఎమ్మెల్యే యనమల దివ్య. ఎమ్మెల్యే హోదాలో రెండు సంవత్సరాలలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆపత్కాలంలో ఉన్న అన్నార్తులకు భారీ మొత్తం ఆర్థిక సాయం రాబట్టిన ఎమ్మెల్యే యనమల దివ్యేనని లబ్దిదారులు అంటున్నారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగా తుని నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో 391 మంది 2కోట్ల 90 లక్షల మేర వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక లబ్దిపొందారు. తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య 70 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 31 లక్షల రూపాయల చెక్కులను అందజేసారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ఆపద్బాంధవిగా ముఖ్య మంత్రి సహాయనిధి నిలిచిందన్నారు.కష్టాల్లో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ,మోతుకూరి వెంకటేష్,తొండంగి, కోటనందూరు మండలాల టీడీపీ అధ్యక్షులు చొక్కా అప్పారావు,పోతల సూరిబాబు, సొసైటీ అధ్యక్షులు పోలిశెట్టి రామలింగేశ్వర రావు, లాయర్ కృష్ణ,ఆత్మ చైర్మన్ నరహరశెట్టి సూర్య ప్రకాష్, చిటికెల శ్రీనివాసరావు,సుర్ల బోడయ్య మంతెన గంగాధర్, తమరాన సత్యనారాయణ,తమరాన వరలక్ష్మి రామకృష్ణ,అప్పన రమేష్,బోడాల జమీలు, బండారు లక్ష్మణరావు,మట్ల గణేష్,అరిగెల నర్సింహమూర్తి,కుర్రా వెంకట రమణ, చొక్కా కాశీ, షేక్ జానీ,వడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల వసూళ్లలో లక్ష్య సాధనకు అధికారులు కృషి చేయాలి
### 2026-27 సంవత్సరానికి జిల్లాకు రూ.543.02 కోట్ల లక్ష్యం.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: వజ్రభారతి, మే 14: జిల్లాలో వివిధ రంగాల నుండి రావలసిన వాణిజ్య పన్నులను వేగవంతంగా వసూలు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. గురువారం వశిష్ట సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు నిర్దేశించిన రూ.485 కోట్ల లక్ష్యానికి 85.41 శాతం వసూళ్లు సాధించామని, వృత్తి పన్ను వసూళ్లలో 86.72 శాతం సాధనతో రాష్ట్రంలో జిల్లా తొమ్మిదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.543.02 కోట్ల వాణిజ్య పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ లక్ష్యంలో భాగంగా వృత్తి పన్ను ద్వారా రూ.16.65 కోట్లు, ఇతర బకాయిల ద్వారా రూ.40.61 కోట్లు, వ్యాట్ పాత చలాన్ల ద్వారా రూ.35.42 కోట్ల వసూళ్ల లక్ష్యాలు ఉన్నాయని తెలిపారు. లక్ష్య సాధనలో అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వాణిజ్య పన్నుల శాఖలో నమోదైన పీహెచ్‌సీలు, ఎంపీడీవోలు, దేవాలయాలు తదితర శాఖలు ప్రతి నెల 10వ తేదీలోపు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వసూళ్లు లేకపోయినా 'నిల్ రిపోర్ట్' తప్పనిసరిగా పంపాలని సూచించారు. లాయర్లు, బార్ అసోసియేషన్ల నుంచి వృత్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జీఎస్టీ అమలులో భాగంగా నకిలీ సంస్థలు, ఉనికిలో లేని పన్ను చెల్లింపుదారులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టామని తెలిపారు. క్షేత్రస్థాయి తనిఖీలలో కొన్ని సంస్థలు పేర్కొన్న చిరునామాల్లో లేకపోవడం, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకపోవడం గుర్తించామని, ఏపీ జీఎస్టీ చట్టం-2017 ప్రకారం సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 45 జీఎస్టీ రిజిస్ట్రేషన్లు, 56 వృత్తి పన్ను రిజిస్ట్రేషన్లు జారీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలు తదితర రంగాల సమాచారంతో ఈ నమోదులు చేపట్టినట్లు చెప్పారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంతో మరిన్ని నమోదులు పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలో బంగారం వ్యాపారులు జీఎస్టీ నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ శాఖల నుంచి కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులు, చెల్లించిన బిల్లుల వివరాలను సేకరించి జీఎస్టీ రిటర్నులతో సరిపోల్చి పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. పెరుపాలెం బీచ్ ప్రాంతంలోని రిసార్టులకు వృత్తి పన్ను నమోదు, నిబంధనల అమలుపై నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మార్చి, ఏప్రిల్ 2026 మధ్య జిల్లాలో రూ.3.67 కోట్ల బకాయిలు వసూలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ బి.నాగార్జున రావు, డిప్యూటీ కమిషనర్ కె.పి. శైలజ శ్రీ, సహాయ కమిషనర్లు డి.సాంబశివరావు, ఏ.వి. శ్రీనివాస్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జీ.పిచ్చయ్య, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్రప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డీపీఓ వై.దోసి రెడ్డి, జిల్లా ఆర్డబ్ల్యూ అధికారి శ్రీనివాసరావు, డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయం ఏవో భావన, డీఎస్పీ రఘువీర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయాలి: మండల అధ్యక్షులు ఇందుగుల

**తాళ్లపూడి, వజ్ర భారతి మే 14:** పార్టీ ఆదేశాల మేరకు ఆయా గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను నియమించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీ బలపడితేనే ఎన్నికలలో మంచి ఫలితాలు వస్తాయని, గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని బి జె పి మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ తెలిపారు . గురువారం సూర్య హైస్కూల్ ప్రాగాణంలో మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో తాళ్లపూడి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. మండలం లో పలు సమస్యలను గుర్తించి అధిరుల దృష్టకి తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ నేతకు ఘన స్వాగతం

**అనంత జిల్లాకు విచ్చేసిన నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఊరి వాకిలి సురేష్ నాయుడు**



అనంతపురం,వజ్ర భారతి మే 14:-జిల్లాలో యువ నాయకుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ఊరి వాకిలి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.స్థానిక నాయకులు,యువకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో మంత్రికి ఆత్మీయ స్వాగతం తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ నాయుడు హుడా చైర్మన్ పదవిపై మంత్రికి వినతిపత్రం అందజేశారు.వినతిని స్వీకరించిన మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ,పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చినట్లు సమాచారం.అలాగే మంత్రి పర్యటన విజయవంతం కావడానికి చేసిన స్వాగత ఏర్పాట్లు,కార్యకర్తల సమన్వయం పట్ల సురేష్ నాయుడిని ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండుటెండలో వాహన తనీఖీలు

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**

**ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్**




**ముధోల్, మే 14 వజ్ర భారతి న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ జానకీ షర్మిళ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ బిట్ల పెర్సిస్ మధ్యాహ్నం వాహన తనీఖీలు చెపట్టారు.మండుటెండను సైతం లెక్క చేయకుండా వాహన తనీఖీలు చేస్తున్న ఎస్ఐ బిట్ల పెర్సిస్ తో "వజ్రభారతి" ప్రతినిధి ఇంత ఎండలో తనీఖీ నిర్వహించడం ఏంటని అడగగా.. పెళ్లిళ్ల సీజన్ కాబట్టి చాలా మంచి వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారని అలాగే మిట్ట మధ్యాహ్నం అక్రమ ఇసుక రవాణా చేపడుతున్నారని అందుకే తనీఖీలు చేయక తప్పడం లేదని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని తనీఖీ నిర్వహించారు.

## నామినేటెడ్ పదవులలో దళిత నాయకులకు న్యాయమేది..?

**మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్**

**నిర్మల్,మే14 వజ్ర భారతి న్యూస్,జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ఏర్పడిన నాటి నుండి నిర్మల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ నామినేటెడ్ పదవిని కూడా నియోజకవర్గంలోని దళిత నాయకులకు కేటాయించకపోవడం ఇది పూర్తిగా దళిత నాయకులను విస్మరించడమే అని దీనిని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాలలో రాబోవు రోజులలో భర్తీ చేస్తున్నటువంటి నామినేటెడ్ పదవులలో నిర్మల్ నియోజకవర్గంలోని దళిత నాయకులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.




# నారా లోకేష్ కు ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి

పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)మే 14:-ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు పాల్గొనడానికి పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఘన స్వాగతం పలికారు.నారా లోకేష్ బాబు సత్యసాయి, అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితోపాటు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్,బీసీ చేనేత శాఖ మంత్రి సవితమ్మ, ఎంపీలు పార్థసారథి,అంబికా లక్ష్మీనారాయణ,సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యేలు



కందికుంట వెంకటప్రసాద్,దగ్గుపాటి వెంకటప్రసాద్, అమ్మినేని సురేంద్రబాబు,బండారు శ్రావణి , జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు శేఖర్, బిజెపి విష్ణువర్ధన్



రెడ్డి,బిజెపి నాయకులు,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## రెండేళ్లలో రూ. 2 వేల కోట్లుతో అభివృద్ధి, సంక్షేమం

### ఈనెల 19న తణుకులో మినీ మహానాడు




**తణుకు, వజ్రభారతి, మే 14:** తెలుగుదేశం పార్టీకు కార్యకర్తలే నిజమైన సైనికులు అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. పార్టీకు బలం కార్యకర్తలేనని చెప్పారు. తణుకు పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఈనెల 19న తణుకు బోగవల్లి బాపయ్య అన్నపూర్ణమ్మ కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించే మినిమహానాడు తోపాటు జిల్లా స్థాయిలో తాడేపల్లిగూడెం మాగంటి ఫంక్షన్ హాలులో 22న జిల్లా మహానాడు, నెల్లూరులో ఈనెల 27, 28, 29 తేదీల్లో జరిగే మహానాడు విజయవంతం చేయా లని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన రెండేళ్ల కాలంలో తణుకు నియోజకవర్గంలో దాదాపు రూ. 2 వేల కోట్లు అభివృద్ధి, సంక్షేమం అమలు చేసినట్లు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్, దేశప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమం అమలు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులను సమన్వ యం చేసుకుని అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సుమారు 54 మంది పార్టీ సీనియర్ నాయకులతోపాటు నియోజవకర్గ సమన్వయ కమిటీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11వ--13వ శతాబ్దపు లలిత ముద్రలో తాండవ శివుడు

**కదిలె పాప హరీశ్వర ఆలయంలో నటరాజ రూపంలో గుర్తింపు**

**చరిత్ర పరిశోధకులు తుమ్మల దేవరావు**

**నిర్మల్,మే14 వజ్ర భారతి న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన కదిలే పాప హరీశ్వర ఆలయ ప్రాంగణంలో 11వ--13వ శతాబ్దాల మధ్యకాలానికి చెందిన అద్భుతమైన నటరాజ రూప తాండవ శివుని శిల్పాన్ని గుర్తించినట్లు ప్రముఖ కవి, చరిత్ర పరిశోధకుడు డా.తుమ్మల దేవరావు తెలిపారు. ఈ శిల్పం శైవ శిల్పకళలో అరుదైన కళాఖండంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.లలిత ముద్రలో ఆనంద తాండవం చేస్తున్న శివుని రూపం ఈ విగ్రహంలో అత్యంత సుందరంగా ప్రతిఫలించింది.విగ్రహానికి బహుభుజాలు ఉండగా, పై కుడి చేతిలో దమరుకం, పై ఎడమ చేతిలో అగ్ని, క్రింది కుడి చేతిలో అభయముద్ర, క్రింది ఎడమ చేతిలో గజహస్త ముద్రలు చెక్కబడ్డాయి. తలపై అద్భుతమైన జటాజూటం మలచబడగా, అందులో గంగా,చంద్రుడు, సర్పాలు సుందరం గా ప్రతిష్ఠించబడ్డాయి.మెడలో హారాలు,కటి సూత్రం, చెవులకు పుష్పాభరణాలు, సర్పాల అలంకరణలు శిల్పకళా నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. మెడ వెనుక భాగంలో అనుచర గణాల రూపాలు కూడా



చెక్కబడ్డాయి.ఈ విగ్రహం కుడికాలిపై నిలబడి, ఎడమ కాలును ఎత్తి నృత్యం చేస్తున్న భంగిమలో కనిపిస్తుంది. ఒకవైపు లాస్య సౌందర్యం, మరోవైపు ఉగ్రరూప భావవ్యక్తీకరణ కలగలిపిన తీరు శిల్పానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కపాలాల రూపకల్పన ద్వారా శిల్పి శైవ తత్వంలోని రౌద్ర--ఆనంద స్వరూపాలను ప్రతిబింబించినట్లు తెలుస్తోంది.విగ్రహ లక్షణాలు,శిల్ప శైలి ఆధారంగా ఇది 11వ నుండి 13వ శతాబ్దాల మధ్యకాలానికి చెందినదిగా భావించవచ్చని డా.తుమ్మల దేవరావు తెలిపారు.కళ్యాణి చాళుక్యుల చివరి దశలో లేదా కాకతీయుల ప్రారంభ కాలంలో ఈ అపురూపమైన నటరాజ శిల్పాన్ని మలచి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.



## శివదేవుని చిక్కాల గ్రామంలో ఇళ్ల స్థలాల లేఅవుట్ పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**పాలకొల్లు, వజ్ర భారతి, మే 14:** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పేదలకు కేటాయించిన 43.52 ఎకరాల భూమికి సంబంధించిన లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలించి, ఇళ్ల స్థలాల కేటాయింపు, గృహ నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. శివదేవుని చిక్కాల గ్రామంలో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో 18 గ్రామాలకు చెందిన లబ్ధిదారుల కోసం 1,976 ఇళ్ల ప్లాట్లు సిద్ధం చేయగా, అందులో 1801 మంది లబ్ధిదారులకు ఇప్పటికే ఇళ్ల స్థలాల పట్టాలు అందజేసినట్లు అధికారులు వివరించారు. లబ్ధిదారులకు స్థలాలు కేటాయించినప్పటికీ ఇంకా అనేక చోట్ల గృహ నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంపై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా గృహ నిర్మాణాలు చేపట్టలేకపోతే, అటువంటి వారికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇంకా గృహాలు నిర్మించని లబ్ధిదారుల వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఇంకా మంజూరు చేయవలసిన ఇళ్ల స్థలాలను అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో ఆర్డీవో దాసిరాజు, హౌసింగ్ ఈఈ రమణారావు, తహసిల్దార్ వై.కృష్ణ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చినిమిల్లి మృతికి చాంబర్స్ కళాశాల యజమాన్యం సంతాపం



**పాలకొల్లు, (వజ్ర భారతి న్యూస్),మే 14:** వైయన్ కళాశాల మాజీ సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్,మాజీ వైస్ ప్రెసిడెంట్, ప్రముఖ వైద్యులు లయన్స్ ఇంటర్నేషనల్ 316జి మాజీ గవర్నర్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ మృతికి ఛాంబర్స్ కళాశాల యజమాన్యం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహించిన సంతాప సభలో కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు మాట్లాడుతూ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ గత నాలుగున్నర దశాబ్దాలుగా శ్రీ వై ఎన్ కళాశాల అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషిచేసి యూజీ నుండి పీజీ స్థాయికి అభివృద్ధి చేసి నాలుగు సార్లు నాక్ ఏ గ్రేడ్,ఎ ప్లస్ గ్రేడ్లు తీసుకువచ్చారన్నారు. నరసాపురం పరిసర ప్రాంతాల వైద్య సేవలు అందించారు. ఆయన మృతి విద్యారంగానికి, వైద్య రంగానికి పేద ప్రజలకు తీరని లోటు అని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ సంతాప సభలో కార్యదర్శి కెవి సీతారామరాజు, కోశాధికారి ఆర్. ప్రవీణబాను, ఉపాధ్యక్షులు తడవర్తి కృష్ణమూర్తి, అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఎబిఎస్ మూర్తి, యన్ .సీతారామరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కారుమూరి బాబ్జి , అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది పాల్గొని డాక్టర్ చినిమిల్లికి నివాళులు అర్పించారు,



## ఆష్ఠ జెడ్పీహెచ్ఎస్ లో ఘనంగా నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

### ఉపాధ్యాయులకు సన్మానం

**ముధోల్,మే14 వజ్ర భారతి న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం ?జెడ్పీహెచ్ఎస్ ఆష్ఠ పాఠశాల ఆవరణలో 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 2026–27' కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామంలోని బడి వయసు పిల్లలందరినీ బడిలో చేర్పించడమే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న నాణ్యమైన విద్య, వసతులపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 2025–26 విద్యా సంవత్సరంలో తెలంగాణ విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా 90% పైగా ఉపాధ్యాయ హాజరును నమోదు చేసినందుకు గాను,ముధోల్ మండలం,ఆష్ఠ కాంప్లెక్స్‌లోని ఎంపీపీస్ ఆష్ఠ అలాగే ఎంపీపీస్ ఆష్ఠ కాలనీ పాఠశాలలకు ప్రతిష్టాత్మకమైన 'సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్' లభించింది.?ఈ సందర్భంగా ఆష్ఠ గ్రామ సర్పంచ్,మండల విద్యాధికారి రమణా రెడ్డి విద్యాబోధనలో, క్రమశిక్షణలో ఆదర్శంగా నిలిచిన ?బలగం రామ్మోహన్ (ప్రధానోపాధ్యాయులు) ఎస్.రాజశేఖర్(ఉపాధ్యాయులు)లను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలతో అభినందనలు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

### ధాన్యం బస్తాల అన్లోడ్,మిల్లింగ్ ప్రక్రియల పరిశీలన




**సంగారెడ్డి జిల్లా,మే14 వజ్ర భారతి న్యూస్(డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా జోగిపేట లోని రామకృష్ణ రైస్ మిల్లు, పుల్కల్ మండలం కోడూరు లోని ఎస్ బి ఎం రైస్ మిల్లును,అడిషనల్ కలెక్టర్ పాండు గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని అన్లోడ్ చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని ఆరా తీశారు. ఎక్కువగా ఏ రకం ధాన్యం వస్తోందని వివరాలు సేకరించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట అన్లోడ్ చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే అకాల వర్షాల వల్ల తడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు.అవసరమైతే ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు.ధాన్యం నిల్వ చేసేందుకు సమీపంలోని రైతు వేదికలను వినియోగించుకోవాలని తెలిపారు. మిల్లుల వద్ద ధాన్యం బస్తాలను అన్లోడ్ చేసుకునే విషయంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.

## కేకే-5 గని లోపలికి దిగిన మంత్రి డా.జి.వివేక్ వెంకటస్వామి

### కార్మికులు పని చేసే పని ప్రదేశాన్ని పరిశీలించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి

**మంచిర్యాల జిల్లా,మే14 వజ్రభారతి న్యూస్,(డా.ఏర్పుల శ్రీనివాస్):** మంచిర్యాల జిల్లా మందమర్రిలోని కేకే సింగరేణి బొగ్గు బావిని బుధవారం రోజున రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సందర్శించి, కేకే–5 గని లోపలికి దిగి కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ,కార్మికులందరూ ప్రేక్స్ పై ఇన్ కాం ట్యాక్స్ ,సొంతింటి కల సమస్య లను పరిష్కరించాలని గనిలోపల కార్మికులు కోరుతున్నారు అని అన్నారు .గత ప్రభుత్వం హయంలో సింగరేణి సంస్థను పట్టించుకోలే,ఆర్థికంగా వాడుకున్నారె తప్ప ఒక్క గని నీ కూడా ప్రారంభించలేదు.కొత్త గనులు,కొత్త ఉద్యోగాలు తీసుకొచ్చి సింగరేణీ కి పూర్వ వైభవం తీసుకువచ్చేలా.ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.సింగరేణి సంస్థ కార్మికులకు రక్షణ కల్పిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించాలి అని తెలిపారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా రీ-సర్వే పూర్తి చేయాలి

## జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**పాలకొల్లు, (వజ్ర భారతి),మే 14:** రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా రీ–సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం యలమంచిలి మండలంలోని ఇలపకుర్రు గ్రామాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ గ్రామంలో కొనసాగుతున్న రీ–సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. భూముల సర్వే, సరిహద్దుల నిర్ధారణ, భూ వివరాల నమోదుపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఏనుగువానిలంక గ్రామంలో నిర్వహిస్తున్న గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతు భూమి సరిహద్దులను గుర్తించి, స్వయంగా రైతు ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ రీ–సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా మరియు కోనసీమ



జిల్లా మధ్య ఉన్న సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. అలాగే ఇలపకుర్రు గ్రామ పరిధిలోని పెరుగులంక భూములను పరిశీలించి, ఆ భూములకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు.అనంతరం లక్ష్మీపాలెం గ్రామంలోని పంట పొలాలను సందర్శించి ధాన్యం రాశులను పరిశీలించారు. ఇంకా ధాన్యం పట్టుబడి జరగకపోవడానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లక్ష్మీపాలెంలో పుష్కర్ ఘాట్ నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రదేశాన్ని పరిశీలించి, సంబంధిత నిర్మాణ ప్రతిపాదనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యలమంచిలిలోని మారుతి సోమేశ్వర రైస్ మిల్లును తనిఖీ చేసి, ధాన్యం బస్తాలతో వచ్చిన ట్రాక్టర్లలో లోడ్లు దిగుమతి కాకపోవడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు, జిల్లా భూ సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ జి.ఎన్.వి. పవన్ కుమార్, ఆర్.ఎస్.డి.టి పి.డేవిడ్సన్, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### పల్లె చెరువు పనులను సందర్శించిన ఆష్ఠ గ్రామ సెక్రటరీ గంగాధర్.. కూలీలు తప్పనిసరిగా సమయపాలన పాటించాల్సిందే

**ముధోల్, మే14 వజ్ర భారతి న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** ముధోల్ మండలం ఆష్ఠ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆష్ఠ గ్రామ సెక్రటరీ గంగాధర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. కూలీలు ఎక్కువగా ఉండడంతో ఫీల్డ్ అసిస్టెంట్ పై భారం పడుతందని, పనిని ఇంకా వృద్ధిలోనికి తీసుకురావడానికి అదనంగా మెట్లను నియమించుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ గైని రాజేశ్వర్ ను ఆయన ఆదేశించారు. వేసవి సెలవుల్లో ఇంటికి వచ్చిన గ్రాడ్యుయేట్, బీటెక్ పిల్లలను మెట్లుగా నియమించుకుంటే వారికి కూడా న్యాయం చేసిన వారం అవుతామని తెలిపారు. అంతేకాకుండా సమయ పాలన పాటించని కూలీల ద్వారా ఉదయం 6:00 గంటలకు వచ్చిన కూలీలు వేచి చూడాల్సి వస్తుందని,అందుకే సమయ పాలన పాటించని కూలీల గురించి ముందుగా వచ్చిన కూలీలు వేచిచూడకుండా ఆన్లైన్ లో హాజరు నమోదు





చేసుకోవాలని కూలీలను కోరారు.కూలీలకు నీటి సదుపాయం కల్పిస్తున్నామని నీటికోసం కూడా కొంతమంది కూలీలను నియమించాలని ఆయన కోరారు.

**ఉపాధి హామీ మెట్లకు సూచనలు:** ఉదయం ఆరు గంటలకే వస్తున్న కూలీలకు ఖచ్చితంగా ఆన్లైన్ లో హాజరు నమోదు చేయాలని, పనిదగ్గర చుట్టాలు, పగ్గాలు అని ఎవరి మొహం చూడకుండా హాజరు వేయాలని కోరారు. ఎవరైతే పొద్దున వచ్చి మధ్యలో వెళ్లి గ్రూప్ ఫోటో కోసం మళ్ళీ వస్తున్నారో వారిని అనుమతించ వద్దని మెట్లకు గట్టి సూచనలు ఇచ్చారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలు

### పట్టుదలతో చదివి వివిధ రంగాలలో ప్రతిభను సాధించి ఉన్నత శిఖరాలు ఎదగాలి.. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.ప్రవీణ






**సంగారెడ్డి జిల్లా,మే14 వజ్ర భారతి న్యూస్,(డా.ఏర్పుల శ్రీనివాస్):** ప్రజా పాలన -- ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల నాలుగవ రోజు వివిధ అవగాహన, ఆరోగ్య, విద్యా, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ తెలిపారు.విద్యా వారోత్సవాల సందర్భంగా పేరెంట్స్ కమిటీ కన్వీనర్ డా.సుజాత ఆధ్వర్యంలో పేరెంట్స్ -- స్టూడెంట్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.ప్రవీణ మాట్లాడుతూ కళాశాలలో నాలుగు ఏఐడీపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరితే డిగ్రీ పూర్తయ్యే లోపే మెరుగైన ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో తల్లిదండ్రులు,అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.అదేవిధంగా ప్రజా పాలన కార్యక్రమంలో



భాగంగా గ్రామ సర్పంచ్‌లు,వార్డు సభ్యులకు కళాశాల తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించారు.విద్యా వారోత్సవాల సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ డెంటల్ కళాశాల ప్రశాంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో ఉచిత డెంటల్ వైద్య శిబిరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పొగాకు వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డా.పి.వసంత్ మాట్లాడుతూ పొగాకు వినియోగం క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుందని హెచ్చరించారు.పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకర జీవనశైలి అలవాటు చేసుకోవాలని, మద్యపానం,మత్తు పదార్థాలు మరియు ప్రమాదకర పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు.శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణ ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా.జి.గాయత్రి, డా.పి.వసంత్ ఆధ్వర్యంలోని ఎమ్మెన్నార్ వైద్య బృందం,వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డా.జగదీశ్వర్,ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఉదయ్ కుమార్, డా.వాణి, డా.ఉమామహేశ్వరి, డా.జోష్ణ, డా.వల్లి సౌభాగ్యం, పేరెంట్స్ కమిటీ కన్వీనర్ డా.సుజాత, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో జనాల కష్టాలను పట్టించుకోలేదు: కేంద్ర మంత్రి పెమ్మసాని

### మినీ మహానాడులో పెమ్మసాని కీలక వ్యాఖ్యలు

### వైసీపీ హయాంలో ప్రజా వ్యతిరేకత పెరిగిందని వ్యాఖ్య

### గుంటూరును అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ

గుంటూరు వేదికగా జరిగిన టీడీపీ మినీ మహానాడులో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక సంస్కృతి పెరిగిందని, జనం ఎదుర్కొంటున్న కష్టాలను ఆ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ సంస్థ మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి హృదయ స్పందన నుంచి పుట్టిన పార్టీ అని అభివర్ణించిన పెమ్మసాని, గత 40 ఏళ్లుగా చంద్రబాబు అత్యంత నిబద్ధతతో పార్టీని నడిపిస్తున్నారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే ప్రతి కార్యకర్తకూ పార్టీలో సముచిత గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ముఖ్యంగా గుంటూరు అభివృద్ధిపై పెమ్మసాని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీ అధికారాన్ని నిలబెట్టుకుంటే, గుంటూరు నగరాన్ని అమెరికా తరహాలో అంతర్జాతీ య స్థాయిలో అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కార్యకర్తలు ఆర్థికంగా స్థిరపడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో 650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీ

## నేడు శంకుస్థాపన చేయనున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

### జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ ..జగ్గారెడ్డి,నిర్మల కృషితో ముందుకు వచ్చిన ప్రాజెక్ట్

**సంగారెడ్డి జిల్లా,మే14 వజ్రభారతి న్యూస్, (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి నియోజకవర్గంలో మహిళలకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే మరో భారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. కే జే ఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలంతొగర్‌పల్లి--అలియాబాద్ ప్రాంతంలో "కేజేఎస్ యూనిట్--××" పేరుతో సమగ్ర ఆహార,పానీయాల తయారీ కేంద్రానికి నేడు మంత్రులు శ్రీధర్ బాబు,దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లు భూమిపూజ చేయనున్నారు.సుమారు రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా దాదాపు1,500 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం పాశమైలారం యూనిట్‌లోనే వందలాది మహిళలు పనిచేస్తుండటం విశేషం.సంగారెడ్డి నియోజకవర్గం లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడే పరిశ్రమ నెలకొల్పాలని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,టీజిఐఐసి చైర్ పర్సన్




నిర్మలా జగ్గారెడ్డి లు కోరారని,వారి కృషి తోనే పరిశ్రమ స్థాపన కు ముందుకు వచ్చామని పరిశ్రమ ప్రతినిధులు తెలియజేశారు.తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రోత్సాహంతో,జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి ల సహకారంతో పరిశ్రమ స్థాపనకు వేగం చేకూరిందన్నారు.

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి:** సంగారెడ్డి నియోజకవర్గం లో 1500 మహిళలకు ఈ పరిశ్రమ ద్వారా ఉపాధి లభిస్తుండటం సంతోషంగా ఉంది. ఒక మహిళగా ఇది నాకు గర్వ కారణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, డా.జి.వివేక్ వెంకట స్వామి ల సహకారం వల్లనే ఇది సాధ్యమైంది అన్నారు.

# సింగరేణికి పూర్వ వైభవం తీసుకొస్తాం





## కొత్త గనులు -- కొత్త ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి డా.జి.వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల జిల్లా, మే14 వజ్ర భారతి న్యూస్,(డా.ఏర్పుల శ్రీనివాస్):** సింగరేణి కార్మికులతో కాకా కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉందన్నారు కార్మిక గనుల శాఖ మంత్రి డా.జి వివేక్ వెంకటస్వామి అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కార్మికులు, అధికారులు సమిష్టిగా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోనీ మందమర్రి సింగరేణి ఏరియాలోని కేకే-5 గని లో బుధవారం రోజున పర్యటించి సింగరేణి సంస్థకు రూ.400 కోట్ల నిధులు ఇప్పించి లక్ష ఉద్యోగాలను కాపాడిన వ్యక్తి కాకా వెంకటస్వామి అని మంత్రి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కోల్ బ్లాక్ టెండర్లలో సింగరేణి సంస్థ పాల్గొనేలా చర్యలు తీసుకుంటోందన్నారు.ప్రేక్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రిటైర్డ్ కార్మికులకు రూ.10 వేల పెన్షన్ వచ్చేలా ఎంపీ వంశీకృష్ణ పార్లమెంట్‌లో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.కొత్త గనులు ప్రారంభమైతే కొత్త ఉద్యోగాలు వస్తాయని, ఆర్కేపీ ఓపెన్‌కాస్ట్ ఫేజ్-2 ద్వారా సుమారు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఫారెస్ట్ అనుమతులు వచ్చిన వెంటనే గనిని ప్రారంభిస్తామని వెల్లడించారు.కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి అధ్యక్షతన త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మందమర్రి సింగరేణి ఏరియాలోని కేకే-5 గనిపై శ్రమశక్తి అవార్డు గ్రహీత ఏడుకోల పవన్ కుమార్ సన్మాన కార్యక్రమానికి మంత్రి వర్యులు ముఖ్య అతిథిగా హాజరై శ్రమశక్తి అవార్డు గ్రహీతలు పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్‌లను మంత్రి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం కార్మికులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు,అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఏపీ కేబినెట్‌లో పొదుపు విప్లవం.. ఎస్కార్ట్ లేకుండా ఒకే వాహనంలో మంత్రులు

**ఆర్భాటాలను పక్కన పెట్టిన ఏపీ మంత్రులు**

**లోకేశ్ ఏర్పాటు చేసిన విందుకు కాన్వాయ్ లేకుండా ఒకే వాహనంలో వచ్చిన మంత్రులు**

**రెండు వాహనాలతో సీఎం క్యాంపు కార్యాలయానికి మంత్రి నారాయణ**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 'పొదుపు మంత్రం' అమలవుతున్న తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ, ఏపీ మంత్రులు తమ విలాసాలను పక్కనపెట్టి సామాన్యుల తరహాలో పొదుపు చర్యలు చేపట్టడం ఒక గొప్ప ముందడుగు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఇప్పటికే తమ భద్రత, కాన్వాయ్ విషయంలో పొదుపు పాటిస్తుండగా... ఇతర మంత్రులు కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఈ ఉదయం సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు ఎస్కార్ట్ వాహనాలను పక్కనపెట్టి, కేవలం ఒక్కో వాహనంలోనే సీఎం కార్యాలయానికి చేరుకున్నారు.గతంలో మంత్రి నారాయణ కాన్వాయ్‌లో తన సొంత వాహనంతో పాటు మరో నాలుగు వాహనాలు ఉండేవి. ఇప్పుడు ఆ కాన్వాయ్‌లో ఏకంగా 50 శాతం తగ్గించుకుంటూ నారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం రెండు వాహనాలతోనే ఆయన నేడు సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు.

## ఏపీలో ప్రభుత్వ టీచర్ల ప్రమోషన్లకు కొత్త రూల్.. ఇకపై ఆ పరీక్ష పాసవ్వాల్సిందే!

- ఏపీలో టీచర్ల ప్రమోషన్లకు టెట్ అర్హత తప్పనిసరి
- సుప్రీంకోర్టు ఆదేశాలతో పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు
- సీనియారిటీ జాబితాలో చేర్చనున్నటెట్ మార్కుల వివరాలు
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఫిన్లాండ్ విద్యా పర్యటన అవకాశం



ఏపీలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉపాధ్యాయుల పదోన్నతులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను తప్పనిసరి చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఉత్తమ ఉపాధ్యాయులను ప్రోత్సహించే దిశగా వారిని ఫిన్లాండ్ పర్యటనకు పంపాలని నిర్ణయించింది. పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన తాజా ఆదేశాల ప్రకారం, ఇకపై స్కూల్ అసిస్టెంట్, గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అర్హతను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటారు. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) నిబంధనలు, గతేడాది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 1 నుంచి 8వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులు సర్వీసులో ఎప్పుడు చేరినప్పటికీ, ప్రమోషన్ సమయంలో టెట్ అర్హత సాధించి ఉండాల్సిందే. ఈ నిబంధన అమలు కోసం స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల సీనియారిటీ జాబితాలో టెట్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఒక కాలమ్‌ను చేర్చనున్నారు. ఇందులో ఉపాధ్యాయుడు ఏపీటెట్ లేదా సీటెట్‌లో అర్హత సాధించారా లేదా, ఏ పేపర్‌లో అర్హత పొందారు, సాధించిన మార్కులు, సబ్జెక్టు, మాధ్యమం వంటి వివరాలను నమోదు చేస్తారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు గతేడాది టెట్ రాసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.



## పటాన్ చెరువు నియోజకవర్గం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించండి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సంగారెడ్డి జిల్లా,మే14 వజ్ర భారతి న్యూస్.(డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి లోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా 2025-2026 సంవత్సరానికి సంబంధించిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా చేపట్టబోయే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి కోట అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ అధికారులతో చర్చించడం జరిగిందని.. రెవెన్యూ శాఖ తరపున ఎన్ఓసి జారీ చేయాలని కోరారు. హెచ్ఎండిఏ నిధులతో కోటను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**వీరవాసరం, వజ్రభారతి, మే 14:** వేసవి ఎండల నేపథ్యంలో కొల్లా భాస్కరమ్మ మరియు వీరరాఘవులు మెమోరియల్ ట్రస్ట్, వీరవాసరం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ట్రస్ట్ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు కొల్లా రాము, మద్దాల గోవిందమ్మ చేతిలో మీదుగా ప్రారంభించడం జరిగిందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దాల రాంబాబు, గుండా రామకృష్ణ, యర్రంశెట్టి సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన ఓబులేసు

**ఘనంగా సన్మానించిన తుగ్గలి రెవెన్యూ అధికారులు**

**తుగ్గలి:** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ నూతన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో)గా గురువారం రోజున బాధ్యతలు స్వీకరించిన ఓబులేసును తుగ్గలి మండల తహసిల్దార్ రవి ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో ఓబులేసుకు శాలువా కప్పి,పూలమాల వేసి అభినందనలు తెలియజేశారు.తుగ్గలి మండల ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందిస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని ఆకాంక్షిస్తూ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రెవెన్యూ శాఖలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సాధించాలని వారు ఆర్డిఓను కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్,ఆర్.ఐ వెంకట్రాముడు,వీఆర్వోలు కాశీ రంగస్వామి, నాగేంద్ర,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

**కరీంనగర్:** కరీంనగర్ లో హోటల్ మహతి కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్య సమావేశం జరిగింది. తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ ను బలోపేతం చేయడం అలాగే రానున్న నెల రోజుల పాటు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పోతన రూప, మండల నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

ఖమ్మం: రూ. 22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయబోతున్నాం.ఖమ్మం జిల్లా పాలేరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా ఉన్నతాధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులతో కలిసి సందర్శించి అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మద్దతు ధర, తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు అమలుపై మంత్రులు స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU